మార్పు కోసం...
# మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

విలేకరులు కావలెను
హైదరాబాద్, అమరావతి
కేంద్రాలుగా
నడుపబడుతున్న
మరో ఉదయం
(అక్రిడేషన్ కలిగి ఉన్న)
తెలుగు దినపత్రికకు తెలంగాణ
ఆంధ్ర ప్రదేశ్ లలోని అన్ని జిల్లాలకు
ఇన్చార్జులు, నియోజకవర్గం మండలాలకు
విలేకరులు కావలెను
మరిన్ని వివరాలకు సంపాదించండి
సెల్:9154842842

ప్రచురణ : హైదరాబాద్, ఖమ్మం, అమరావతి, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి/ చీఫ్ ఎడిటర్ : జి. శ్రీధర్ /సంపుటి :5 సంచిక 214 25 గురువారం, జనవరి 2024 పేజీలు: 4/వెల రూ5/-



## ప్రజలను అవమానించేలా పోస్టులు సరికాదు

### సోషల్ మీడియాలో బాధ్యతగా వ్యవహరించాలి
### బిఆర్ఎస్ సోషల్ మీడియా పోస్టులపై కెటిఆర్ చురకలు

కరీంనగర్,జనవరి24(మరో ఉదయం):

మిగతా 2 లో

## ఫిబ్రవరి 16న భారత్ బంద్

### రాకేష్ టికాయత్ ప్రకటన

న్యూఢిల్లీ,జనవరి24(మరో ఉదయం):

రైతు సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఫిబ్రవరి 16న భారత్ బంద్ను పాటించనున్నట్లు రైతు సంఘం నాయకుడు రాకేష్ టికాయత్ ప్రకటించారు. పంటలకు గరిష్ఠ మద్దతు ధర కల్పించే చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రైతు సంఘాలతో పాటు వ్యాపారులు సైతం తమ నిర్ణయానికి మద్దతు ఇవ్వాలని కోరారు. భారత్ బంద్ లో సంయుక్త కిసాన్ మోర్చా తో సహా అనేక రైతు సంఘాలు పాల్గొననున్నాయి. రైతులు కూడా ఆ రోజు పొలాలకు వెళ్లకూడదని కోరారు. ఎంఎస్పి హామీ చట్టం, నిరుద్యోగం, అగ్నివీర్ పథకం, పెన్షన్ స్కీమ్లు వంటి వాటితో ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని రాకేష్ టికాయత్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దుకాణదారులు మాత్రం షాపులు తెరిచి రైతులకు అందుబాటులో ఉండాలన్నారు. ఇది రైతుల సమ్మె మాత్రమే కాదని.. ఈ సమ్మెలో ఇతర సంస్థలు కూడా పాల్గొంటాయని చెప్పారు. ఈ సమ్మె ద్వారా ప్రభుత్వానికి గట్టి సందేశం పంపాలని కోరారు.

## ప్రత్యేకహోదాతోనే ఎపికి మనుగడ



అది దక్కకుండా ఇద్దరూ పోటీ పడ్డారు
బిజెపికి ఊడిగం చేస్తున్న
నేతలతో ఎపికి నష్టం
చంద్రబాబు, జగన్ రాజకీయాలతో ప్రత్యేకహోదా మాయం
కాంగ్రెస్ కార్యకర్తలు ఇదే
విషయం ప్రచారం చేయాలి
కాంగ్రెస్ శ్రేణులకు
పిసిసి చీఫ్ షర్మిల పిలుపు

2 లో

విశాఖపట్టణం,జనవరి24(మరో ఉదయం):

## ఇండియా కూటమిలో లుకలుకలు



- వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఒంటరి పోటీ
- బెంగాల్ సిఎం మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు

కోల్కతా,జనవరి24(మరో ఉదయం):

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి, టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ సంచలన వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్తో కలసి పోటీచేసే ప్రసక్తి లేదన్నారు. బెంగాల్లో బిజెపిని ఓడించాలంటే తాను ఒంటరి పోరాటం చేయడమే మంచిదని నిర్ణయించానని అన్నారు. అందుకే ఈ సారి జరగబోయే లోక్సభ ఎన్నికలకు ఒంటరిగానే వెళ్తామని వెల్లడించారు. రాష్ట్రంలోని 42 సీట్లకు సంబంధించి కాంగ్రెస్తో ఎలాంటి సంప్రదింపులు జరగలేదన్నారు. ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాతే పొత్తుపై తదుపరి నిర్ణయం తీసుకుంటామని వివరించారు. కాంగ్రెస్ తో కలిసి కాకుండా ఈ సారికి ఒంటరిగానే ఎన్నికల బరిలో పోరాడతామని తెలిపారు. రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర గురించి తనకు సమాచారం లేదని మమతా బెనర్జీ స్పష్టం చేశారు. కాగా.. మమతా బెనర్జీపై కాంగ్రెస్ నేత అధిర్ రంజన్ చౌదరి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. ఆమె అవకాశవాది అని విమర్శించారు. దీదీ సహకారం లేకుండానే రానున్న లోక్సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పోటీ చేయాలని ఆయన కోరారు. అధిర్ వ్యాఖ్యలతో ఇండియా కూటమి భాగస్వామ్య పార్టీల్లో గందరగోళం నెలకొంది. బెంగాల్లో కాంగ్రెస్కు మమతా బెనర్జీ కేవలం రెండు సీట్లు మాత్రమే ఆఫర్ చేశారని, సీట్ల కోసం



## త్వరగా రీజినల్ రింగ్ రోడ్డు భూసేకరణ చేపట్టాలంటూ సిఎంకు కిషన్ రెడ్డి లేఖ

హైదరాబాద్,జనవరి24(మరో ఉదయం)

భారత్ మాల, రీజినల్ రింగ్ రోడ్డు భూ సేకరణ ప్రక్రియ చేపట్టాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్రమంత్రి, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి కోరారు. ఈ మేరకు సిఎంకు లేఖ రాశారు. భారత్ మాల, రీజినల్ రింగ్ రోడ్డు భూ సేకరణ ప్రక్రియ చేపట్టాలని ఆ లేఖలో కోరారు. భారతమాల పథకంలో భాగంగా తెలంగాణ రాష్ట్రంలో నిర్మించే జాతీయ రహదారులకు భూ సేకరణ చేయాల్సి ఉంది. రీజనల్ రింగ్ రోడ్డు భూ సేకరణ కోసం నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియాకు (ఎన్హెచ్ఏఐ)కి 50 శాతం నిధులు జమ చేయాలని కిషన్ రెడ్డి కోరారు. హైదరాబాద్ ఔటర్ రింగ్ రోడ్డుకు వెలుపల రెండు భాగాలుగా 347.84 కిలోమీటర్ల మేర రహదారిని నిర్మించాల్సి ఉంది. ఫస్ట్ ఫేజ్ కింద 158.64 కిలోమీటర్ల ఉత్తర భాగానికి కేంద్ర ప్రభుత్వం జాతీయ రహదారి హోదా ప్రకటించింది. 70 శాతానికి పైగా భూ సేకరణ వ్యయాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమానంగా భరించాలని గతంలో ప్రభుత్వాలు ఒప్పందం చేసుకున్నాయి. రహదారి నిర్మాణ బాధ్యతను కేంద్ర ప్రభుత్వం తీసుకుంది. యుటిలిటీస్ కింద రీజినల్ రింగ్ రోడ్డు నిర్మాణంలో అడ్డంగా వచ్చే కరెంట్ స్తంభాలు, ట్రాన్స్ ఫార్మర్లు, టెలికం లైన్లను తొలగించడం తరలింపు వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం భరించాలి. రహదారి నిర్మాణ వ్యయం ఎక్కువగా ఉన్నందున కేంద్ర ప్రభుత్వం వెనకడుగు వేసింది. దీనిపై అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వానికి లేఖ రాసింది. యుటిలిటీస్ తరలింపు వ్యయం భరించడం సాధ్యం కాదని రాష్ట్ర ప్రభుత్వం ప్రతి లేఖ పంపించింది. దీంతో భూ సేకరణ ప్రక్రియ నిలిచిపోయింది.

## అయోధ్యలో రద్దీ తగ్గేవరకు వెళ్లొద్దని మంత్రులకు మోడీ హితవు

### అయోధ్య విజయంతో మోడీకి కేబినేట్ అభినందన
### జన్మజన్మలకు ఒక్కసారి మాత్రమే వచ్చే అవకాశం
### ఏకవాక్య తీర్మానంతో మంత్రివర్గం తీర్మానం

న్యూఢిల్లీ,జనవరి24(మరో ఉదయం):

అయోధ్యలో రామమందిర ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని అభినందిస్తూ కేంద్ర క్యాబినెట్ బుధవారంనాడు ఏకగ్రీవంగా ఒక తీర్మానాన్ని ఆమోదించింది. మోదీని ప్రశంసలతో ముంచెత్తింది. రామమందిర నిర్మాణం జన్మకొకసారి వచ్చే అవకాశం కాదని, జన్మజన్మలకు ఒకసారి వచ్చే అవకాశం అని పేర్కొంది. శతాబ్దాలుగా అయోధ్యలో రామాలయ నిర్మాణం జరగాలన్న ప్రజల ఆకాంక్షలను మోదీ నెరవేర్చారని ఆ తీర్మానం కొనియాడింది.క్యాబినెట్ సమావేశంలో కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ తన మంత్రివర్గ సహచరుల తరఫున మోదీని అభినందిస్తూ తీర్మానాన్ని చదవి వినిపించారు. బుధవారంనాడు జరిగిన మంత్రివర్గ సమావేశం ఒక చారిత్రక సమావేశమని ఆయన పేర్కొన్నారు. దేశంలో క్యాబినెట్ సిస్టం మొదలైనప్పటి నుంచి ఎన్నో చారిత్రక నిర్ణయాలు తీసుకోవడం జరిగిందని, అయితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో అయోధ్యలో విజయవంతంగా రామాలయ నిర్మాణం జరగడం, ప్రాణప్రతిష్ఠ నిర్వహించడం చరిత్రలోనే ప్రముఖంగా నిలిచిపోతుందని అన్నారు. 1947లో దేశానికి స్వాతంత్య్రం వచ్చినప్పటికీ, దేశ ఆత్మ 'ప్రాణప్రతిష్ఠ' 2024 జనవరి 22న జరిగిందని రాజ్నాథ్ అభివర్ణించారు. రామాలయం పర్యటనలను ప్రస్తుతానికి వాయిదా వేసుకోవాలని కోరారు. మోదీ అధ్యక్షతన బుధవారంనాడు జరిగిన మంత్రివర్గ సమావేశంలో ఆయన ఈ మేరకు సలహా ఇచ్చారు. మంత్రులు తమ పర్యటనలను మార్చికి వాయిదా వేసుకోవాలని, అప్పుడైతే



సజావుగా రామయ్యను దర్శించుకోవచ్చని, చక్కటి దర్శనానుభూతిని పొందవచ్చని ప్రధాని సూచించారు. కాగా, అయోధ్యలో బాలరాముడి ప్రతిష్ఠ అనంతరం లక్షల సంఖ్యలో భక్తులు క్యూలు కడుతున్నారు. వీరి రద్దీని దృష్టిలో ఉంచుకుని దర్శనం వేళలు పెంచేందుకు అధికారులు నిర్ణయించారు. ఇంతవరకూ రాత్రి 7 గంటల వరకూ ఉన్న దర్శన వేళలను 10 గంటల వరకూ

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన బ్రిటిష్ హైకమిషనర్

### ముఖ్యమంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన హైకమిషనర్ అలెక్స్ ఎల్లిస్
### అంబేడ్కర్ సచివాలయంలో కలిసిన హైకమిషనర్
### రేవంత్ రెడ్డితో పాటు ఉన్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని బ్రిటిష్ హైకమిషనర్ అలెక్స్ ఎల్లిస్ మర్యాదపూర్వకంగా కలిశారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సచివాలయంలో బుధవారం సాయంత్రం కలిశారు. అలెక్స్ ఎల్లిస్ వెంట తెలంగాణ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఒవెన్, పొలిటికల్ ఎకానమీ అడ్వైజర్ నళిని రఘురాం, ఎంఈఏ బ్రాంచ్ సెక్రటరియేట్ హెడ్ జె.స్నేహజ తదితరులు వున్నారు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కూడా ఉన్నారు.

## ఎపిలో కాంగ్రెస్ నీచ రాజకీయాలు

### తనపై తన కుటుంబాన్నే ఎక్కుపెట్టారన్న జగన్

తిరుపతి,జనవరి24(మరో ఉదయం):

ఏపీలో కాంగ్రెస్ పార్టీ నీచ రాజకీయాలు చేస్తోందని వైకాపా అధినేత, సీఎం జగన్ విమర్శించారు. తిరుపతిలో ఇండియాటుడే విద్యాసదస్సుకు సీఎం హాజరయ్యారు. కాంగ్రెస్ పార్టీ రాజకీయ లబ్ధికోసమే రాష్ట్రాన్ని విడదీసింది. గతంలో మా బాబాయిని మంత్రిని చేసి మాపై ప్రయోగించింది. ఇప్పుడు మళ్లీ మా కుటుంబాన్ని విడదీసే ప్రయత్నం చేస్తోంది. నా సోదరిని ఏపీ అధ్యక్షురాలిగా చేసి నాపై ప్రయోగిస్తోంది. విభజించి పాలించడమే ఆ పార్టీ నిత్య విధానం. కాంగ్రెస్ గతం నుంచి పాఠాలు నేర్చుకోలేదు. ఆ పార్టీకి మరోసారి దేవుడు గుణపాఠం చెబుతాడు. ఇప్పటికిప్పుడు సీఎం పదవి నుంచి దిగిపోయినా బాధపడను. వైకాపా మేనిఫెస్టోలోని 99శాతం హామీలు నెరవేర్చాం. వచ్చే ఎన్నికల్లో తప్పకుండా మా పార్టీయే గెలుస్తుంది. ఏపీ రాజకీయాల్లో జాతీయ పార్టీలకు పెద్దగా స్థానం లేదు. సర్వేల ఆధారంగానే వైకాపాలో టికెట్ల కేటాయింపని జగన్ వివరించారు.

మరో ఉదయం
TELUGU DAILY & NEWS CHANNEL

# సంపాదకీయం

## రాజకీయ సంస్కరణలు రావాల్సిందే !

భారత జనాభా 140 కోట్లకు చేరిన క్రమంలో ప్రజల ఆశలు, ఆకాంక్షలు నెరవేరడం లేదు. పాలకుల్లో మార్పులు రావడం లేదు. ఒకే పార్టీలో ఉంటున్న కొందరు గుత్తాధిపత్యం చెలాయిస్తున్నారు. పాలనలో ఒక్కరే నిరంతరంగా ఉండే విధానం పోవాలి. పార్లమెంట్, అసెంబ్లీలకు ఒక్కరినే నిరంతరంగా ఎన్నుకునే విధానం కూడా మంచిది కాదు. ఈ క్రమంలో రాజకీయాల్లో రొటేషన్ పద్దతి రావాలి. అమెరికా తరహాలో కేవలం రెండు పర్యాయాలు మాత్రమే ఎన్నికల్లో పోటీచేసే విధానం రావాలి. ఒక్కరే ఏళ్లతరబడి ఎంపిలుగా, ఎమ్మెల్యేలుగా గెలవకుండా రెండు టర్మ్‌ల కాలాన్ని పరిగణించాలి. ఈ మేరకు రాజ్యాంగంలో సవరణలు రావాల్సి ఉంది. అప్పుడే యువతకు అవకాశం వస్తుంది. యువత రాజీకాయల్లోకి వస్తే మార్పులు కూడా వస్తాయి. ఎన్నికల్లో పోటీ చేసేవారికి అర్హతలను కూడా నిర్ణయించాలి. ఇలా అర్హతలు లేకపోవడం వల్లనే స్వాతంత్ర్యానంతరం ప్రజాస్వామ్య ఫలాలు అందరికీ అందడం లేదు. కొందరే పాలకులుగా ఉంటూ..ప్రజల ఆకాంక్షలను విస్మరిస్తున్నారు. అందుకే 75 ఏళ్ల స్వాతంత్ర్యోత్సవంలో ఇంకా పేదలు పేదలుగానే ఉన్నారు. ఆకలి కోసం అలమటిస్తున్న వారు అలాగే ఉన్నారు. రాజకీయ నేతలు కూడా పేదల పేరు చెప్పి పబ్బం గడుపుకుంటున్నారు. ఇదంతా కూడా పాలకుల నిర్లక్ష్యంగానే చూడాలి. మనం వేసే ఓటు సక్రమంగా పనిచేస్తుందా లేదా అన్నది ప్రజలు ఆలోచన చేయాలి. మన ఓటును ఆయుధంగా చేసుకుని దేశాన్ని సక్రంగా ముందుకు తీసుకుని వెళుతున్నా రా లేదా అన్న ఆలోచన చేయాలి. ఏదో ఓటేశామన్న నిర్లిప్త ధోరణి కారణంగా పాలకులు రాజకీయాలను వ్యాపారంగా మార్చుకుని, అధికారం చేతబట్టి శాసిస్తున్నారు. ప్రజలను ఓటుబ్యాంకుగా తయారుచేసుకుని వారిని మభ్యపెట్టడం అలవర్చుకున్నారు. ఎన్నికల అక్రమాల్లో ఆరితేరిన నేతలంతా పాలకులుగా పెత్తనం చెలాయిస్తున్నారు. ఓట్లను కొనుగోలు చేయడం ఎలాగో నేర్చుకున్నారు. తమకు అనుకూలమైన ఎన్నికల అధికారులను, పోలీస్ అధికారులను అడ్డం పెట్టుకుని ఓట్లను వేయించుకుని ఎన్నికవుతున్నారు. ఈ విధానం పోవాలంటే ఎన్నికల్లో భారీ సంస్కరణలు రావాలి. ఒక్కరే నిరంతరంగా సర్పంచ్ నుంచి ఎంపి వరకు ఎన్నికయ్యే పద్దతికి స్వస్తి పలకాలి. చట్టసభల్లో అమెరికా లాగా కేవలం రెండు పర్యాయాలు మాత్రమే పోటీచేసే అవకాశం మాత్రమే ఉండాలి. ఎంపి, లేదా ఎమ్మెల్యేగా గెలిచిన వారు రెండు టర్మ్‌లకు మించి పనిచేయకుండా చట్టబద్ద విధానం అమల్లోకి తీసుకుని రావాలి. జీవితాంతం ఒక్కరే ఎంపిగా లేదా ఎమ్మెల్యేగా ఉండే విధానం పోవాలి. దీనికి తక్షణ రాజ్యాంగ సవరణ అవసరం. అప్పుడు ప్రజల్లో ఎక్కువ మందికి ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం వస్తుంది. కొందరు నాయకులు మాత్రమే నిరంతరంగా అధికారాన్ని అడ్డం పెట్టుకునే ఆగత్యం ఉండదు. అలాగే కుటుంబంలో ఒక్కరికి ఒకే పదవి అన్న విధానం కూడా రావాలి. వారసత్వ రాజకీయాలను అడ్డుకోవడానికి ఇది దోహద పడగలదు. దేశంలోని యువత, మేధావులు దీనిపై చర్చచేయాలి. అలాగే రాజకీయ నాయకుల అవినీతిపై తక్షణం విచారణ జరిగేలా చట్టాలు రావాలి. సామాన్యులకు ఎలా అయితే చట్టబద్ద విచారణ సాగి, శిక్షలు పడుతున్నాయో రాజకీయాలను, పాలనను అడ్డం పెట్టుకుని కోట్లు గడిస్తున్న నాయకులకు కూడా అలాగే విచారణ జరగాలి. శిక్షలు పడాలి. ఇలాంటి సంస్కరణలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలి. అక్రమంగా వేలకోట్లు సంపాదిస్తున్న వారంతా మహా నేతాలుగా చలామణి అవుతున్నారు. ఇకపోతే రాష్ట్రాల్లో అధికారం లో ఉండగా అవినీతికి పాల్పడిన నేతలను విచారించి కఠినచర్యలు తీసుకునే అధికారం కేంద్రప్రభుత్వానికి ఉండాలి. కేంద్రంలో అవినీతి జరిగితే కూడా నేతలను తక్షణం విచారించే రాజ్యాంగ వ్యవస్థ రావాలి. ఎప్పటికప్పుడు సంస్కరణలు చేసుకుంటూ.. రాజ్యాంగాన్ని సవరించుకుంటున్న మనం ఈ విషయంలో

కూడా సవరణలకు పూనుకోవాలి. ప్రాంతీయ పార్టీలు అధికారంలోకి రావడం వల్ల ఆయా నేతల కారణంగా ఎక్కువ శాతం అవినీతికి ఆస్కారం ఏర్పడింది. అలాంటి వారి పనిపట్టే చట్టబద్ద వ్యవస్థ ఉండాలి. రాజకీయ పార్టీల నేతల అవినీతిపై సత్వర విచారణకు సుప్రీం సూచించినా అడుగు ముందుకు పడడం లేదు. అవినీతి కేసులు ఉన్నా ముఖ్యమంత్రులుగా, మంత్రులుగా చలామణి అవుతున్నారు. బెయిల్ మీద ఉన్న జగన్ సిఎంగా చలామిణి అవుతున్నారు. తెలంగాణలో తొమ్మిదిన్నరేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారు. ఇలాంటివన్నీ విచారణకు అర్హమైనవిగా ఉండాలి. ఇలాంటి అనేక విషయాలను చూస్తున్నాం కనుక రాజ్యాంగ సవరణలు అవసరం. ఇందుకు దేశవ్యాప్తంగా చర్చ చేయాలి. రాజకీయ అవినీతిని నిరోధించేలా రాజ్యాంగ సంస్కరణలకు శ్రీకారం చుడితేనే మన ప్రజాస్వామ్యానికి అర్థం ఉంటుంది. మన ప్రజాస్వామ్యం బలపడుతుంది. అంత్యంత ముఖ్యమైన ఇలాంటి విషయాల్లో ఎంతమేరకు సత్ఫలితాలు సాధించామో ప్రజలు,మేధావులు చర్చించు కోవాల్సిన అవసరం ఇప్పుడు ఏర్పడింది. అలాగే కొందరే ఎల్లకాలం పాలకులుగా ఉండడంతో భారత పాలనా తీరులో మార్పు రావడంలేదు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా పరిఢవిల్లుతున్నా అది కేవలం పాలకులకు మాత్రమే ఉపయోగ పడుతోంది.నిరంతరంగా ఒక్కరే ఎంపిగా, ఎమ్మెల్యేగా లేదా సిఎంలు, ప్రధానులు, మంత్రులుగా ఉండకుండా లేదా మరే ఇతర రాజకీయ పదవిలో కొనసాగే హక్కు లేకుండా రాజ్యాంగ సంస్కరణలు రావాలి. కనీసం రెండు టర్మ్‌లకు మించి ఒక వ్యక్తి ఏ పదవిలో అయినా ఉండకుండా అమెరికా తరహాలో రాజ్యాంగ సవరణ చేసుకోవాలి. అప్పుడే రాజకీయ అవినీతిని అరికట్ట వచ్చువచ్చు. ఇందుకు ప్రజల్లో బలమైన చర్చ జరగాలి. ఈ రకమైన సంస్కరణలకు జనం ఉద్యమించాలి. అప్పుడే పార్లమెంటులో చట్టం రాగలదు.

మొదటి పేజీ తరువాయి

## ప్రజలను అవమానించేలా పోస్టులు సరికాదు

ప్రజలను కించపరిచేలా మాట్లాడొద్దని బీఆర్ఎస్ సోషల్ మీడియా వారియర్స్‌కు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. ప్రజలను తప్పుపట్టేలా పోస్టులు పెట్టవద్దన్నారు. ప్రజలు ఎప్పుడూ తప్పు చేయరని అన్నారు. కరీంనగర్ జిల్లా కేంద్రంలో బీఆర్ఎస్ సోషల్ మీడియా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. '2001 ఏప్రిల్ 27 నాడు జలదృశ్యంలో పార్టీ పుట్టిన నాడు మొదటి సమావేశం జరిగింది. ఆ నాడు ఉద్యమానికి ఊపిరిలూదింది.. ఊపిరిపోసింది ఇదే కరీంనగర్ గడ్డ. ఎస్సారార్ కాలేజీలో ఆ నాడు 2లక్షల పైచీలుకు తెలంగాణ ప్రజలు కదిలివచ్చి.. తెలంగాణ ఉద్యమం సజీవంగా ఉంది.. తెలంగాణ నినాదం సజీవంగా.. తెలంగాణ రావాలన్న కోరిక బలంగా ఉందని దేశం మొత్తానికి చాటిచెప్పిన సందర్భం సింహగర్జన' అన్నారు. 2001లో ఉద్యమానికి ఊపిరిపోసినా.. 2006లో మళ్లీ పునర్జన్మనిచ్చినా ఇదే కరీంనగర్ గడ్డపై ఆ నాడు 2లక్షల ఓట్ల మెజారిటీతో కేసీఆర్‌ను ఉప ఎన్నికల్లో గెలిపించింది. మళ్లీ దేశానికి బలంగా తెలంగాణ కావాలని చెప్పింది కరీంనగర్ గడ్డ గొప్పతనమే. 2009లో ఆశలు లేవు.. అయిపోయింది టీఆర్ఎస్ పరిస్థితి.. 45 సీట్లలో పోటీ చేస్తే పది సీట్లే గెలిచింది.. అయిపోయింది కేసీఆర్, టీఆర్ఎస్ పని.. తెలంగాణ రాష్ట్రం ఇక రాదు అనే పరిస్థితుల్లో మరోసారి అక్కున చేర్చుకొని గుండెల్లో పెట్టుకొని 2009 నవంబర్ 29న అల్గునూర్‌లో అగ్గి అంటించింది ఇదే కరీంనగర్ గడ్డ అనేమాట మీ అందరికీ గుర్తు చేస్తున్నాను. కరీంనగర్ నిరాహార దీక్షలో అల్గునూర్‌లో ఆయన అరెస్టు కాగానే తెలంగాణ అంతా అగ్గి అంటుకున్న విషయం మీ అందరికీ తెలుసు. మొన్న జరిగిన ఎన్నిక డిసెంబర్ 3న వచ్చిన ఫలితం.. హతాశయులయ్యే పరిస్థితి కాదు. ఇంట్లో దుప్పటి కప్పుకొని పడుకునేంత బాధాకరమైన ఫలితం కాదు' అని కేటీఆర్ స్పష్టం చేశారు. సోషల్ మీడియా భావోద్వేగంతో ఉంటరు. ఉద్యమ పార్టీగా.. ఉద్యమంలో మొదటి నుంచి ఉన్న తమ్ముళ్లు.. తర్వాత వచ్చిన తమ్ముళ్లకు తెలంగాణతో, కేసీఆర్, పార్టీతో భావోద్వేగపూరిత అనుబంధం ఉంటుంది. కొందరిని చూసిన ప్రజలను మోసం చేసిన నాయకులను చూశాం కానీ.. నాయకులను మోసం చేసిన ప్రజలను చూడలేదు అని కొందరు పోస్టులు పెట్టారు. నేను మిమ్మల్ని చేతులెత్తి వేడుకుంటున్నా.. ఇలాంటి భావోద్వేగపూరిత మాటలు ప్రజలను కించపరిచేలా మాట్లాడడం సరికాదు. ఎందుకంటే అదే ప్రజలు మనకు అండగా నిలబడ్డరు. అదే ప్రజలు తెలంగాణ ఉద్యమంలో ఏం లేని నాడు.. 2001లో కేసీఆర్ బయలుదేరిన నాడు.. మజిల్ పవర్ లేదు.. మనీ పవర్ లేదు. మీడియా పవర్ లేదు. ప్రత్యర్థులకు కొదవ లేదు. ఏం లేనినాడు కూడా కేసీఆర్‌ను ఎత్తిన పెట్టుకున్నది.. గుండెల్లో పెట్టుకున్నది అదే ప్రజలు.. నడిపించింది అదే ప్రజలని మరిచిపోవద్దు. ఒక్కసారి 1.85శాతం తేడాతో మనపై చిన్నపాలి అలకచూపెడితే దానికి ప్రజలను నిందించడం సోషల్ మీడియాలో మంచిది కాదు. ఇలాంటి పనులు చేయొద్దు' అంటూ సూచించారు.తెలంగాణ ప్రజల మనసు మళ్లీ తిరిగి ఎట్ల గెలుచుకుందాం.. లోక్‌సభ ఎన్నికల్లో మళ్లీ ఎట్లా జెండా పాతుదాం.. మళ్లీ ఎట్ల గులాబీ జెండా ఎగురవేద్దామనే దిశగా ఆలోచిద్దాం పొరపాటున కూడా ప్రజలను నిందించే విధంగా, ప్రజల తీర్పును అవమానించేలా మాట్లాడొద్దు. గెలుపుతోని పొంగిపోవద్దు.. ఓడిపోతే కుంగిపోవద్దని మన నాయకుడు కేసీఆర్ చెబుతారు. ఉద్యమం ప్రారంభమైన కొత్తలో రసమయి బాలకిషన్, గోరెటి వెంకన్న, వరంగల్ శీనులాంటి వారితో కూర్చొని పాటలు రాసేది. కేసీఆర్ ఆ నాడే పిడికిలి బిగించి.. కవులు, కళాకారులతో పాటలు రాయించి.. స్వయంగా కూర్చోని ఈ పాటలకు మెరుగులుదిద్దిన పరిస్థితి' అని కేటీఆర్ గుర్తు చేశారు.

మొదటి పేజీ తరువాయి

## ప్రత్యేకహోదాతోనే ఎపికి మనుగడ

ప్రత్యేక హోదా సాధిస్తేనే ఎపికి మనుగడ ఉంటుందని ఆంధ్రప్రదేశ్ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల అన్నారు. ఇది కాంగ్రెస్ వల్ల మాత్రమే సాధ్యం కాగలదని అన్నారు. ఈ మేరకు గతంలో పదేళ్లపాటు పాలన చేసిన చంద్రబాబు, వైఎస్జగన్ పాలకుల తీరుపై షర్మిల స్వరం పెంచారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలుగా బాధ్యతలు స్వీకరించిన షర్మిల జిల్లాల్లో పర్యటిస్తున్నారు. బుధవారం విశాఖ జిల్లా పర్యటనకు వచ్చిన ఆమె దస్పల్ల హోటల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశం అయ్యారు. షర్మిల సమక్షంలో ఈ సందర్భంగా పలు పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. అనంతరం మీడియాతో మాట్లాడిన షర్మిల తన అన్న సీఎం జగన్మోహన్ రెడ్డిపై సెటైర్లు వేశారు. మూడు రోజుల కిందట సీఎం జగన్ పై విమర్శలు చేస్తూ జగన్ రెడ్డి అని సంబోధించిన షర్మిలను.. ఆమె బంధువు వైవీ సుబ్బారెడ్డి తీవ్రస్థాయిలో విమర్శించారు. విశాఖలో మాట్లాడిన షర్మిల.. జగనన్న గారు అని సంబోధిస్తూ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ ఇద్దరి కారణంగానే ప్రత్యేక హోదా దక్కలేదన్నారు. వీరు బిజెపికి లొంగిపోయి ఊడిగం చేస్తున్నారని మండి పడ్డారు. అధికార వైఎస్ఆర్ సీపీతోపాటు తెలుగుదేశం పార్టీ, భారతీయ జనతా పార్టీపై విమర్శలు గుప్పించారు. ఏపీలో కుమ్మక్కు రాజకీయాలు జరుగుతున్నాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీతో వైసీపీ, టీడీపీ కుమ్మక్కయ్యాయని మండిపడ్డారు. టీడీపీ అధినేత చంద్రబాబు వి కనిపించే పొత్తులు అని, వైసీపీ అధినేత సీఎం జగన్‌వి కనిపించని పొత్తులు అని విరుచుకు పడ్డారు. విశాఖపట్టణం జిల్లా కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో వైఎస్ షర్మిల పాల్గొన్నారు. ఏపీ సీఎం జగన్‌పై షర్మిల మరోసారి విరుచుకుపడ్డారు. 2019 ఎన్నికల్లో తమ పార్టీ ఎంపీలను గెలిపిస్తే ప్రత్యేక హోదా తీసుకొస్తానని చెప్పారని షర్మిల గుర్తుచేశారు. దాంతో ప్రజలు 22 మంది ఎంపీలను గెలిపించారని వివరించారు. ప్రత్యేక హోదా ఏదీ అని అడిగారు. లోక్ సభ ఎన్నికల్లో వైసీపీ ఎంపీలు గెలిచిన వెంటనే సీఎం జగన్ ఆ విషయం మరచి పోయారని మండిపడ్డారు. రాష్ట్రానికి హోదా కోసం ఒక్కరోజు కూడా ఉద్యమించ లేదని స్పష్టంచేశారు. ఉత్తరాంధ్రను వైసీపీ, తెలుగుదేశం పార్టీ రెండు మోసం చేశాయని వివరించారు. ఉత్తరాంధ్రలో ఉన్న కంపెనీలను ప్రైవేట్‌కి అప్పగిస్తున్నారని వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. గంగవరం పోర్టును అదానీకి తక్కువ ధరకు విక్రయించారని మండిపడ్డారు. విశాఖ స్టీల్ ఇందిరమ్మ హయాంలో ఏర్పడిందని గుర్తుచేశారు. వైఎస్సార్ హయాంలో 7 మిలియన్ టన్నుల ఉత్పత్తి జరిగిందని పేర్కొన్నారు. విశాఖ ఉక్కును ప్రైవేటీకరించడం కుట్రలో భాగం అని షర్మిల ధ్వజమెత్తారు. నష్టాలు అని చెప్పి 30 వేల మంది కార్మికులను రోడ్డున పడేశారని మండిపడ్డారు. విశాఖలో మెట్రో రైల్ ప్రాజెక్టు పత్తా లేకుండా పోయిందని షర్మిల విమర్శించారు. బీజేపీ తొత్తులుగా వైసీపీ, టీడీపీ ఉన్నాయని షర్మిల విమర్శించారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ఇలా ఎప్పుడూ జరగలేదన్నారు. అసలు సిఎంను కలిసే అవకాశం మంత్రులు, ఎంపిలకే లేదన్నారు. ఇంతకన్నా దారుణం ఉంటుందా అన్నారు. వైసిపి పాలనలో రాష్ట్రం అన్ని రంగాల్లో వెనుకబడిపోయిందంటూ, దీనికి కారణం జగనన్న గారు కాదా అని ప్రశ్నించారు. ప్రతిపక్షంలో ఉండగా ప్రత్యేక హోదా కోసం జగనన్న గారు ఎన్నో మాటలు చెప్పారని, అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తిగా విస్మరించారని విమర్శించారు. ప్రత్యేక హోదా కోసం మూకమ్మడిగా రాజీనామాలు చేద్దామని జగనన్న గారు చెప్పారని, 25 ఎంపీ సీట్లు ఇస్తే కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తీసుకువస్తామని చెప్పిన జగనన్న గారు ఎందుకు ఆ మాట నిలబెట్టుకోలేకపోయారని షర్మిల ప్రశ్నించారు. ఎన్నికల్లో స్పెషల్ స్టేటస్ నినాదంగా ఎత్తుకొని జగనన్న గారు పోటీ చేశారని షర్మిల పేర్కొన్నారు. జగనన్న గారు చెప్పిన ఈ మాటలన్నీ అవాస్తవమా..? అని ఆమె ప్రశ్నించారు. ఒక్కసారి కూడా బిజెపిని స్పెషల్ స్టేటస్ కోసం జగనన్న గారు ప్రశ్నించలేదని షర్మిల ఆరోపించారు. రాష్ట్రానికి స్పెషల్ స్టేటస్, స్పెషల్ ప్యాకేజీ కూడా లేకుండా



పోయిందని షర్మిల విమర్శించారు. అధికార, ప్రతిపక్షాలపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆంధ్ర రాష్ట్రంలో కుమ్మక్కు రాజకీయాలు నడుస్తున్నాయని ఆరోపించారు. బీజేపీతో టీడీపీ, వైసీపీ కుమ్మక్కయ్యాయన్నారు. బీజేపీతో చంద్రబాబువి బయటకు కనిపించే పొత్తులని, వైసీపీవి కనిపించని పొత్తులన్నారు. ఉత్తరాంధ్ర ప్రాంతాన్ని అధికార ప్రతిపక్షాలు రెండు మోసం చేశాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రాంతంలోని కంపెనీలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పనంగా కట్టబెడుతున్నారన్నారు. గంగవరం పోర్టును 600 కోట్లకు అదానీకి అమ్మేశారన్నారు. 30 ఏళ్ల లీజు తర్వాత గంగవరం పోర్ట్ ప్రభుత్వ పరం కావాల్సి ఉందని, కానీ ప్రభుత్వం ఆదానికి అమ్ముతోందని ఆరోపించారు. నిబంధనలను తుంగలో తొక్కి ప్రభుత్వ వాటా 10 శాతం తక్కువకు అమ్మేశారని విమర్శించారు. విశాఖ ఉక్కు ప్రైవేటీకరణ చేయడం ఒక కుట్ర అని షర్మిల ఆరోపించారు. ఇందిరమ్మ హయాంలో ఏర్పడిన విశాఖ స్టీల్ ను అమ్మే ప్రయత్నం చేస్తున్నారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దీన్ని కాపాడుతుందని స్పష్టం చేశారు. వైఎస్సార్ హయాంలో మూడు మిలియన్ టన్నుల ఉత్పత్తి సామర్థ్యం కలిగిన స్టీల్ ప్లాంట్ ను ఏడు మిలియన్ టన్నుల ఉత్పత్తి కి పెంచారని వెల్లడించారు. నష్టాల సాకు చూపి ప్రైవేటీకరణ చేయాలని చూస్తున్నారని, ఇది తగదన్నారు. విశాఖకి రైల్వే జోన్ , ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వలేదని, బిజెపి ప్రజలను మోసం చేస్తుందని విమర్శించారు.రాష్ట్రంలో, కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావాలని, అధికారంలోకి వచ్చిన వెంటనే విభజన హామీలను అమలు చేయడంతో పాటు స్టీల్ ఎ÷-లాంట్ ను పరిరక్షిస్తామని స్పష్టం చేశారు. బీజేపీకి తొత్తులుగా ఉన్న వైసీపీ, టీడీపీ లను ఓడగొట్టాలని, అంతవరకు క్యాడర్ అంకితభావంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. షర్మిల పర్యటన సందర్భంగా గతంలో ఎన్నడూ లేనివిధంగా కార్యకర్తల కోలాహలం కనిపించింది. సుమారు 10 ఏళ్ల తర్వాత భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పార్టీ సమావేశానికి హాజరయ్యారు. వివిధ పార్టీలకు చెందిన సుమారు వందమంది నాయకులు కార్యకర్తలు షర్మిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిలో వైసీపీకి చెందిన కొయ్యి ప్రసాద్ రెడ్డి తో పాటు పలువురు నాయకులు ఉన్నారు. షర్మిల ప్రసంగిస్తున్న సేపు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఈలలు వేస్తూ సందడి చేశారు.


## సిఎంను ఎమ్మెల్యేలు కలిస్తే తప్పేంటి

**సమస్యలు వివరించే హక్కు వారికి లేదా**
**దీనిపై కావాలనే కొందరి దుష్ప్రచారం**
**సిఎంను ఎవరైనా కలవవచ్చన్న మంత్రి దామోదర**
**తమ కలయికలో రాజకీయం లేదని సునీత స్పష్టీకరణ**

హైదరాబాద్,జనవరి24(మరో ఉదయం)

సిఎంగా ఉన్న వ్యక్తిని ఏ రాజకయి పార్టీకి చెందిన వారైనా కలవవచ్చు. తమ సమస్యలను ముఖ్యంగా నియోజకవర్గ సమస్యలను చర్చించవచ్చు. కానీ దౌర్భాగ్యమేమంటే అలాంటి ఓ మంచి ఆచారాన్ని తుంచేశారు. దీంతో విపక్షంలో ఉన్న ఏ పార్టీకి చెందిన వారైనా సిఎంను కలిస్తే పార్టీ మారుతారన్న ప్రచారాన్ని చేస్తున్నారు. ఇది మంచిపద్దతి కాదు. తాజాగా నలుగురు బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు సిఎం రేవంత్ రెడ్డిని కలవడం ఇప్పుడు రాజకీయంగా దుమారం రేపుతోంది. అయితే సిఎం రేవంత్‌ను ఎవరైనా, ఏ పార్టీ వారైనా కలవ వచ్చని మంత్రి దామోదర రాజనర్సింహ అన్నారు. ఇది సరైన పద్దతి కూడా. ఇందులో రాజకీయాలకు తావు లేదన్నారు. అలాగే తాము కలవడంపై విమర్శలను నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కూడా ఖండించారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన చేదు అనుభవా లను పక్కన పెట్టిన బీఆర్ఎస్..ప్రభుత్వంపై ఎదురుదాడికి దిగింది. లోక్ సభ ఎన్నికల్లో ఎలాగైనా రెండంకెల స్థానాలను గెలవాలని ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. ఈ తరుణంలో సీఎం రేవంత్ రెడ్డిని బీఆర్ఎస్‌కి చెందిన

నలుగురు ఎమ్మెల్యేలు సీఎం రేవంత్‌ను తన నివాసంలో మంగళవారం కలిశారు. దీంతో వారు పార్టీ మారుతున్నారనే ప్రచారం



సాగింది. సిఎంతో భేటీపై మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని ఎమ్మెల్యేలు కూడా ఖండించారు. ఉమ్మడి మెదక్ జిల్లాకు చెందిన కొత్త ప్రభాకర్ రెడ్డి, గూడెం మహిపాల్ రెడ్డి, మాణిక్ రావు, సునీతా లక్ష్మారెడ్డిలు మంగళవారం సీఎం రేవంత్ రెడ్డిని మర్యదపూర్వకంగా కలిశారు. సీఎంతో తమ భేటీ ఎలాంటి రాజకీయ ప్రాధాన్యత లేదన్న నలుగురు ఎమ్మెల్యేలు స్పష్టత ఇచ్చారు. స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్స్, ప్రొటోకాల్ ఉల్లంఘన, గన్‌మెన్ల కుదింపు తదితర అంశాలపై చర్చించేం దుకు ముఖ్యమంత్రిని కలిశామని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి తెలిపారు. ఎస్‌డీఎఫ్ నిధులు అర్ధాంతరంగా ఆపేయడం వల్ల అభివృద్ధి పనులు జరగడం లేదని అన్నారు. ప్రొటోకాల్ పాటించకుండా తమను ఇబ్బంది పెడుతున్న విషయాన్ని సీఎం దృష్టికి తీసుకెళ్లామన్నారు. పటాన్‌చెరు నియోజకవర్గ అభివృద్ధికి సహకారం అందించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరినట్టు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి తెలిపారు. ఈ అంశాలు తప్ప మరే అంశాలు తమ మధ్య చర్చకు రాలేదని వివరించారు. తమతో 30 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని మంత్రి కోటిరెడ్డి అన్నారు. ఈ నేపథ్యంలో దావోస్ పర్యటన ముగించుకుని రేవంత్ హైదరాబాద్

# అక్రమార్కులకు అండగా అధికారులు

- అశ్వాపురంలో ఇటుక బట్టీలకు అనుమతి ఇవ్వలేదంటున్న పంచాయతీ సెక్రటరీలు
- కాల్చిన ఇటుక బట్టీలు అక్రమంగా నడిపితే చర్యలేవి..?
- కళ్లున్నా కబోదుల్లా అధికారులు..ఎవరి వాటా ఎంత..?
- అక్రమ బట్టీలపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి

: సామజిక కార్యకర్త కర్నె రవి

**భద్రాద్రి జిల్లా బ్యూరో కర్నే బాబు జనవరి :24 మరో ఉదయం**

అశ్వాపురం మండలంలో ఉన్న కాల్చిన ఇటుక బట్టిల వివరాలు తెలియజేయాలని, అశ్వాపురం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం ప్రజా సమాచార అధికారి ( ఆర్టిఐ పిఐఓ)ని అడగ్గా, అసలు మండలంలో ఒక్క ఇటుక బట్టి కూడా లేదని ఆయా పంచాయతీ సెక్రటరీ లు సమాచారం ఇచ్చారని సామాజిక కార్యకర్త కర్నె రవి తెలిపారు. మండలంలో ఉన్న తుమ్మల చెరువు, మనుబోతుల గూడెం చెరువులనుండి నిత్యం వందలాది ట్రాక్టర్లతో మట్టిని తీసుకు వస్తూ, ఇటుక పరిశ్రమ కు ఉపయోగిస్తున్నప్పటికి, రెవెన్యూ అధికారులు చూసిచూడనట్లు వ్యవహరిస్తున్నారని, అనుమతులు లేకుండా ఇటుక బట్టీలు నడుపుతున్నప్పటికీ చర్యలు తీసుకోకుండా అక్రమార్కులకు సహకరిస్తున్నారని ఆరోపించారు. ఇటుకలు కాల్చేందుకు అటవీ కలపను అక్రమ మార్గంలో తీసుకొని వస్తున్నారని, అటవీ అధికారులు సైతం చర్యలు తీసుకోవడం లేదన్నారు.సింగరేణి బొగ్గు అక్రమంగా రవాణా చేసి ఇటుక బట్టీ కాల్చి బూడిద చేస్తున్న సింగరేణి అధికారులు చోద్యం చూస్తున్నారు, విద్యుత్ చోరీ చేసి ఇటుక బట్టి వద్ద విద్యుత్ వినియోగం చేస్తున్న విద్యుత్ శాఖ అధికారులు మామూళ్ల మత్తులో ఊగుతున్నారు , ఇటుక బట్టీ కాల్చి వాయు కాలుష్యము చేస్తున్న ప్రజల ప్రాణాలు తో చెలగాటం ఆడుతున్న అధికారులు ఇటుకల బట్టి యాజమాన్యం ఇచ్చే డబ్బులు కూ ఆశ పడి చూసి చూడనట్టు వదిలి వేస్తున్నారు చెరువుల్లో మట్టి తవ్వకాలు, కలప అక్రమ వినియోగంతో ఇటుక బట్టీలు నిర్వహిస్తున్న వారిపై పూర్తి ఆధారాలతో కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని సామాజిక కార్యకర్త లాయర్ కర్నె రవి అన్నారు.



# పలువురు బాధితులను పరామర్శించిన పాల్వంచ దుర్గ

**భద్రాద్రి జిల్లా బ్యూరో కర్నే బాబు జనవరి : 24 మరో ఉదయం**

మణుగూరు : మణుగూరు మండలం మాజీ జడ్పిటిసి పాల్వంచ దుర్గ, 100 పడకల ఆసుపత్రిలో పలువురిని పరామర్శించారు. పగిడేరుకు చెందిన ఇర్ప శ్యామల ఆరోగ్యం బాగా లేకపోవడంతో ఆమె ఇంటికి వెళ్లి యోగ క్షేమాలు అడిగి తెలుసుకుని, ఆమెకు ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మణుగూరు ఏరియా హాస్పిటల్ లో ఆపరేషన్ జరిగిన దర్రాజు యశోద, కొరసం ఝాన్సీని పరామర్శించారు.



# మాతాజీ నగర్ లో డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలి...

## ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

**మరో ఉదయం ప్రతినిధి కూకట్పల్లి**

కూకట్పల్లి నియోజకవర్గం లోని బేగంపేట డివిజన్ మాతాజీ నగర్ లో గత వారం రోజులుగా డ్రైనేజీ వాటర్ పొంగి పొర్లాటంతో స్థానికంగా ఉన్న ప్రజలు ఇబ్బందులు పడుతున్నారాని వెంటనే సమస్యను పరిష్కరించాలని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పేర్కొన్నారు. బేగంపేట కార్పొరేటర్ మహేశ్వరి శ్రీహరితో కలిసి మాతాజీ నగర్ లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బుధవారం పర్యటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ మాతాజీ నగర్ లో డ్రైనేజీ పొంగిపొర్లడంతో సమస్యలు పరిశీలించి మాతాజీ నగర్ వొంపులో ఉండడం వల్ల సనత్ నగర్ పై భాగంలో ఉండడం వలన పైనుండి వస్తున్న నీరు, డ్రైనేజీ నీళ్ళు, క్రింది భాగంలో నిలిచిపోతుందని అదేవిధంగా డ్రైనేజీ సమస్యలు ఎదురవుతున్నాయని అన్నారు. వాటర్ వర్క్స్ అధికారులు ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతూ సగభాగం వరకు పైప్ లైన్ ఏర్పాటు చేశామని మిగిలిన భాగం నూతన పైపులను ఏర్పాటు చేసి సత్వరమే సమస్యను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఇంజనీరింగ్ అధికారులు, వాటర్ వర్క్స్ అధికారులు , సురేష్ యాదవ్, రాజయ్య , స్థానికులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ను మర్యాదపూర్వకంగా ఘర్షణ కరాటే కోచ్ వారి బృందం...

**మరో ఉదయం ప్రతినిధి, కూకట్పల్లి**

కూకట్పల్లి కి చెందిన నమ్రత, సంజయ్ ఆల్ ఇండియా యూనివర్సిటీ కరాటే గేమ్స్ కి ఎంపికయి వచ్చే నెలలో పంజాబ్ లో జరిగే పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా కరాటే కోచ్ అబ్దుల్ బాకీ ఆధ్వర్యంలో నూతనంగా ఎమ్మెల్సీ బాధ్యతలు స్వీకరించిన మహేష్ కుమార్ గౌడ్ ను తెలంగాణ కరాటే అసోసియేషన్ అధ్యక్షులను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారి ద్వారా అభినందనలు పొందారు.ఈ కార్యక్రమంలో ఫతేనగర్ కాంగ్రెస్ డివిజన్ ప్రెసిడెంట్ రమేష్ తమాండో కరాటే మార్షల్ ఆర్ట్స్ అకాడమీ జనరల్ సెక్రటరీ డా. విజయ భవాని, సెయి రూపేష్, కరాటే మాస్టర్ రామస్వామి, హరి, నజీర్ మరియు జిషాన్ తదితరులు పాల్గొన్నారు.



# జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ అభినవ్ అభిలాషను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నేతలు..

**మరో ఉదయం ప్రతినిధి,కూకట్పల్లి**

కూకట్పల్లి జిహెచ్ఎంసి జోనల్ కమిషనర్ అభిలాష్ అభినవ్ ని కూకట్పల్లి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జి,కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ముమ్మారెడ్డి ప్రేమ కుమార్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గ అభివృద్ధి విషయంలో పూర్తిస్థాయిలో జనసేన పార్టీకి సహకరించాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు కొల్లా శంకర్. నాగేంద్ర , కె లక్ష్మణరావు , పండుగ సూర్య , రతన్ , వేముల మహేష్ , పసుపులేటి ప్రసాద్ , సుబ్బు ,శ్రీనివాసరావు ,మధు, వీర మహిళలు ముంతాజ్ , రాధిక , లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.



# డివిజన్లో మంజూరైన పనులను వేగవంతంగా పూర్తి చేయండి...

## కార్పొరేటర్ రోజా దేవి

**మరో ఉదయం ప్రతినిధి శేర్లింగంపల్లి**

వివేకానంద నగర్ డివిజన్లో మంజూరైన అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలని డివిజన్ కార్పొరేటర్ రోజా దేవి రంగారావు పేర్కొన్నారు. వివేకానంద నగర్ డివిజన్లోని వివేకానంద నగర్ కాలనీలో హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ సేవరేజ్ బోర్డు డీజీఎం వెంకటేశ్వర్లు, మేనేజర్ ప్రియాంక, జిహెచ్ఎంసి ఏఈ ఆశ లతో కలిసి వివేకానంద నగర్ కాలనీలో కార్పొరేటర్ మాధవరం రోజా దేవి రంగారావు బుధవారం పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ డివిజన్లో మంజూరు అయిన సివరేజ్ లైన్స్, సీసీ అండ్ బీటీ రోడ్స్ పనులను కాంట్రాక్టర్స్ తోటి మాట్లాడి తొందరగా చేయించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మాధవరం రంగారావు, రామచంద్ర రావు, హిమగిరి రావు, రవికుమార్, వివేకానంద నగర్ కాలనీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వరరావు, వర్క్ ఇన్స్పెక్టర్ గురువారెడ్డి, ఎస్ ఎఫ్ ఎ సుదర్శన్, సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# అయోధ్య ఆహ్వానం అందినా వెల్లలేకపోయా

## భద్రతా కారణాలతోనే అంటూ మోహన్‌బాబు వెల్లడి

**హైదరాబాద్,జనవరి24(మరో ఉదయం):**

అయోధ్యకు రావాలని ఆహ్వానం ఉన్నా, భద్రతా కారణాలతో వెళ్లలేకపోయానని నటుడు మోహన్ బాబు తెలిపారు. నరేంద్ర మోదీ ప్రధాని అయ్యాక భారతీయ, సంస్కృతి, సంప్రదాయాలను ప్రపంచానికి చాటి చెప్తున్నారు. ఆయన ప్రధాని అయ్యాక దేశ ప్రతిష్ట పెరుగుతోంది. అయోధ్యలో బాల రాముడి ప్రాణప్రతిష్ట వేడుకకు రావాల్సిందిగా తనకు కూడా ఆహ్వానం అందించారు. అయితే, భద్రతా కారణాల వల్ల రాలేకపోతున్నానని, తనను క్షమించమని లేఖ రాశాను. ఇంతటి మహత్తర కార్యక్రమాన్ని చేపట్టిన ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలుపుతున్నాను అని మోహన్ బాబు వెల్లడించారు. అయోధ్య రామమందిర ప్రారంభోత్సవం సందర్భంగా హైదరాబాద్ ఫిల్మ్ నగర్‌లోని దైవ సన్నిధానంలో ఆలయ కమిటీ సభ్యులతో కలిసి ప్రత్యేక హోమం నిర్వహించారు. అయోధ్య ఆహ్వానం ఉన్నా మోహన్ బాబు వెళ్లకపోవడంపై నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఏళ్లుగా హిందువులు ఎదురు చూస్తున్న ఈ చారిత్రక వేడుకకు వెళ్లలేకపోయేంత పని ఏం ఉందని ప్రశ్నిస్తున్నారు. ప్రధాన మంత్రి, ముఖ్యమంత్రులు, సినీ, రాజకీయ, వ్యాపార ప్రముఖులకు లేని భద్రతా ఇబ్బందులు మోహన్ బాబుకు ఏమున్నాయో? అని మరికొంత మంది ప్రశ్నిస్తున్నారు. అద్భుత వేడుకకు ఆహ్వానం లేదని ఎంతో మంది బాధపడుతుంటే, ఉన్నా ఉపయోగించుకోలేకపోయారని కలెక్షన్ కింగ్ పై కన్నెర్ర చేస్తున్నారు.అయితే ప్రస్తుతం మోహన్ బాబు 'కన్నప్ప' మూవీ పనుల్లో బిజీగా ఉన్నారు. మంచు విష్ణు ప్రధాన పాత్రలో ఈ సినిమా తెరకెక్కుతోంది. ఈ సినిమాపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమాలో శివుడి పాత్రలో ప్రభాస్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. మలయాళ స్టార్ మోహన్ లాల్, కన్నడ స్టార్ శివరాజ్ కుమార్, లేడీ సూపర్ స్టార్ నయనతార సహా పలువురు ప్రముఖులు ఇందులో నటిస్తున్నారట. బాలీవుడ్ దర్శకుడు ముఖేష్ కుమార్ సింగ్ ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నారు.

# నిజాంపేట్ వెంకట సాయి హెూమ్స్ లో ఘనంగా పరిటాల రవి వర్ధంతి వేడుకలు...

**మరో ఉదయం ప్రతినిధి శేర్లింగంపల్లి**

నిజాంపేట విలేజ్ లోని వెంకట సాయి హెూమ్స్ గ్రౌండ్లో పరిటాల రవి వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శివరాం మిత్ర మండలి %ఀ% పరిటాల యూత్ ఆధ్వర్యంలో పరిటాల రవీంద్ర వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. దివంగత నేత పరిటాల రవి ఎప్పుడూ పేద ప్రజల పక్షాన నిలబడి పోరాడుతూ వచ్చారని పలువురు వక్తలు కొనియాడారు. పరిటాల రవి 19వ వర్ధంతి సందర్భంగా బుధవారం కూకట్ పల్లి హౌసింగ్ బోర్డు, నిజాంపేట కు చెందిన తెలుగుదేశం, కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు రవి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన టీపీసీసీ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కుసుమకుమార్ మాట్లాడుతూ రాజకీయంగా రవిని ఎదుర్కోలేని వారు కుట్రలు చేసి ఆయన హత్యకు కారణం అయ్యారని ధ్వజమెత్తారు. రవి మరణించి 19 సంవత్సరాలు అయినా నేటికీ ఆయన పేద ప్రజల గుండెల్లో నిలిచి ఉండడానికి ఆయన చేసిన సేవా కార్యక్రమాలు కారణమన్నారు. పరిటాల రవి ఎమ్మెల్యేగా మంత్రిగా చేసిన మంచి పనులు ఎప్పటికీ తెలుగు రాష్ట్ర ప్రజలకు గుర్తుంటాయన్నారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జెట్టి కుసుమ కుమార్ టి పి సి సి మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్,కొలన్ హనుమంతరావు , హైదర్ నగర్ కార్పొరేటర్ నార్న శ్రీనివాస్,మాజీ కార్పొరేట్ భాను ప్రసాద్, కొలన్ లీడర్ నరసింహారెడ్డి,కొలన్ శ్రీనివాస్ రెడ్డి, అన్నా సత్యనారాయణ , కోన సత్యం గౌడ్ , చిల్లీస్ శ్రీనివాస్,విద్యాసాగర్ రావు,రంగరాయ ప్రసాద్, మాజీ జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, నిజాంపేట కార్పొరేటర్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని శివరాం మిత్ర మండలి %ఀ% పరిటాల యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానగా అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించి శ్రద్ధాంజలి గడిచారు. శివరాం మిత్రమండలి సభ్యులు గుంటుపల్లి వంశీకృష్ణ,నేలపాటి కరుణాకర్ రావు, చుండి అనంతయ్య చౌదరి,కోటపాటి రమేష్, చంద్ర వెంకటేశ్వరరావు, గంటాశరత్ అక్కినేని సుధాకర్,శశి,ఆంజనేయులు, సత్యా నాని,రావిపాటి శేషగిరి,కడియాల ఇందిరా తదితరులు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్‌లో ఆధిపత్య పోరు

- మెదక్ సీటు కోసం కవిత పట్టు
- అంతర్గత కుమ్ములాటల్లో కెసిఆర్ కుటుంబం
- హరీష్ ప్రోద్బలంతోనే సిఎంతో ఎమ్మెల్యేల భేటీ
- బిజెపి నేత రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు

**సిద్దిపేట,జనవరి 24(మరో ఉదయం):**

మెదక్ ఎంపీ సీటుకోసం కేసీఆర్ కుటుంబంలో గొడవలు జరుగుతున్నా యని బీజేపీ నేత, దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మెదక్ నుంచి పోటీకి ఎమ్మెల్సీ కవిత పట్టుబడుతోందని అందుకే హరీష్ రావు బ్లాక్ మెయిల్ చేస్తున్నారని చెప్పారు. మెదక్ జిల్లాకు చెందిన నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను సీఎం రేవంత్ రెడ్డి వద్దకు పంపించింది కూడా హరీష్ రావేనని అన్నారు. మెదక్ జిల్లాలో గెలుస్తామన్న భరోసాతోనే కవిత పట్టుదలతో ఉందని, దీనిని హరీష్ రావు వ్యతిరేకిస్తున్నారని అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలు హరీష్ రావుకు తెలియకుండానే సీఎంను కలిశారా అని రఘునందన్ ప్రశ్నించారు. వాళ్ళతో బలవంతంగా ప్రెస్ మీట్ పెట్టించారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేలు త్వరలో మొత్తం కాంగ్రెస్ లో చేరుతారని.. పార్లమెంట్ ఎన్నికల తరువాత బీఆర్ఎస్ జీరో అవుతుందని జోస్యం చెప్పారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి తరువాత కూడా బీఆర్ఎస్ పార్టీ నేతలకు జ్ఞానం రాలేదన్నారు. పార్టీ మీద పెత్తనం కోసం ఒకరిపై ఒకరు ఆధిపత్య పోరు జరుపుతున్నారని విమర్శించారు. అంతకుముందు సీఎం రేవంత్ రెడ్డిని కలవడంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వివరణ ఇచ్చారు. తెలంగాణ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తాము పార్టీ మారడం లేదని స్పష్టం చేశారు. నియోజక అభివృద్ధి కోసం సీఎంను, మంత్రులను కలవటం తమ బాధ్యతని తెలిపారు. తాము పార్టీ మారుతున్నట్లు తప్పుడు ప్రచారం జరుగుతోందని అందుకే వివరణ ఇస్తున్నామని చెప్పారు. కేసీఆర్ నాయకత్వంపై తమకు పూర్తి నమ్మకం ఉందని.. లోక్ సభ ఎన్నికల్లో భారీ మెజార్టీతో మెదక్ ఎంపీ సీటు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని నలుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కలవడం ఇప్పుడు రాష్ట్రంలో హాట్‌టాపిక్‌గా మారింది. ఆ నలుగురు ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరబోతున్నారన్న వార్త సంచలనాన్ని రేపుతోంది. ఈ క్రమంలో ఈ వ్యవహారంపై దుబ్బాక మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు స్పందిస్తూ.. బీఆర్ఎస్‌పై ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఖర్మ సిద్ధాంతం ఇప్పుడు బీఆర్ఎస్‌కు అనుభవంలోకి వస్తోందని.. ఎవరు చేసుకున్నది వారికే తిరిగి వస్తుందన డానికి ఆ నలుగురు ఎమ్మెల్యేలు సీఎంను కలవడమే నిదర్శనమన్నారు. భూమి గుండ్రంగా ఉంటదని.. మనమేం చేస్తే అదే తిరిగి వస్తుందంటే ఇదే అని చెప్పుకొచ్చారు. మెజారిటీ ఉన్నా కూడా అప్పుడు బీఆర్ఎస్ చేసిన పని ఇప్పుడు కాంగ్రెస్ చేస్తోందన్నారు. పార్టీలను చీల్చడానికి, ఎమ్మెల్యేలను చేర్చుకో వడానికి బీఆర్ఎస్‌కు ఏడేండ్లు పడితే... కాంగ్రెస్‌కు ఏడు నెలలు కూడా పట్టడం లేదన్నారు. హరీశ్‌రావు ప్రోద్బలం లేకుండా వీరు వెళ్తారా అని బీజేపీ నేత ప్రశ్నించారు. బీఆర్ఎస్‌లో బావ బామ్మర్ధులకు పడటం లేదన్నారు. కవిత మెదక్ ఎంపీగా పోటీ చేస్తున్నట్లు వార్తలు రావడంతో జిల్లా నేతలు, ఎమ్మెల్యేలు అలెర్ట్ అవుతున్నారన్నారు. హరీష్‌రావు ప్రోద్భలం లేకుండా వారంతా సీఎంను కలిసే అవకాశం లేదన్నారు. ప్రజలు తిరస్కరించిన తరువాత కూడా బీఆర్ఎస్ నేతల్లో మార్పు రావడం లేదన్నారు. పార్లమెంట్ ఎన్నికల తరువాత బీఆర్ఎస్ పెద్ద జీరో అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రోటోకాల్ అంటే ఏమిటో తమకు నిన్నటి వరకు గుర్తు లేదా అని నిలదీశారు. బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు కనీసం అభివృద్ధికి నిధులు ఇవ్వలేదని మండిపడ్డారు. ఈ దుష్ట సంప్రదాయం తెచ్చింది బీఆర్ఎస్ అని విరుచుకుపడ్డారు. రానున్న ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే అది మూసీ, బంగాళాఖాతంలో వేసినట్లే అని అన్నారు. 2009 లో కేసీఆర్ అధ్యక్ష పీఠం గుంజుకోవడానికి జరిగిన కొట్లాట మళ్ళీ ఇప్పుడు ఆ పార్టీలో జరుగుతోందన్నారు. బీఆర్ఎస్ అధ్యాయం మొన్నటి ఎన్నికలతో ముగిసిందన్నారు. అధికారం కోల్పోయినా ఇంకా తాము అధికార పార్టీ అన్నట్లుగా వారు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటనడం కేటీఆర్ అవివేకానికి నిదర్శనమన్నారు. కాంగ్రెస్, బీజేపీ ఒక్కటే అయితే ఇక ఎన్నికల అవసరం ఉంటుందా అని ప్రశ్నించారు. బీజేపీకి ఈసారి రాష్ట్రంలో 16 సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. బీఆర్ఎస్‌కు 12 సీట్లు అనడం భ్రమ అని.. 90 సీట్లతో అధికారంలో ఉన్నప్పుడే ఆ పార్టీకి సింగిల్ డిజిట్ వచ్చిందన్నారు. ఇప్పుడు ఆ పార్టీని గల్లీలో కాంగ్రెస్ రానియదని.. ఢిల్లీలో



